క్లుప్తంగా

వైభవంగా విగ్రహ పునఃప్రతిష్ఠ వేడుకలు

వేంసూరు: మండలంలోని జయలక్ష్మీపురంలో ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహపునః ప్రతిష్ఠ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్‌రెడ్డి సతీమణి శ్రీలక్ష్మి, ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొని పూజలు చేశారు. ఆతర్వాత అన్నదానాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామస్తులు వారిని సన్మానించారు.

ఉచిత కరాటే శిక్షణ ప్రారంభం



కరాటే శిక్షణను ప్రారంభిస్తున్న మాస్టర్ పిచ్చయ్య

సత్తుపల్లి టౌన్: లైన్ బుడోకాన్ కరాటే హెల్త్ క్లబ్ ఆధ్వర్యాన సత్తుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఉచిత కరాటే శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల శారీరక, మానసిక దృఢత్వం ఏర్పడుతుందని, ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 5.30 నుంచి 7గంటల వరకు శిక్షణ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌ఓ గణేష్ వెంకట్రావుతో పాటు బాలకృష్ణ, కామినేని శ్రీనివాస్, రాజరత్నాచారి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి వినోద్‌రావుకు సన్మానం

మధిర: ఖమ్మం లోక్‌సభ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు ప్రచారంలో భాగంగా బుధవారం మధిరలోని పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో వినోద్‌రావుతోపాటు మాజీ మంత్రి విజయ రామారావును నాయకులు సత్కరించారు. ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ అధ్యక్షులు చారు గుండ్ల నర్సింహమూర్తి, వనమా కిరణ్‌కుమార్ తో పాటు వంగవీటి రాజశేఖర్, కురువెళ్ల వెంకట పురుషోత్తంరావు, పల్లపోతు ప్రసాదరావు, కపిలవాయి జగన్‌మోహన్‌రావు, వెచ్చా వీరభద్రరావు, సముద్రాల ఉపేందర్, పల్లపోతు కృష్ణారావు, శ్రీరాంమూర్తి, రాజా చక్రధర్‌రావు, చలువాది సత్యం, బీజేపీ నాయకులు ఏలూరు నాగేశ్వరరావు, విజయరాజు, చిలువేరు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

తోపుడుబండి వితరణ



వస్త్రాంకు బండి అందజేస్తున్న క్లబ్ సభ్యులు

వైరా: వైరాలో రోడ్డు పక్కన కూరగాయల వ్యాపారం చేసుకునే నిరుపేద నూనావత్ వస్రామ్‌నాయక్‌కు లయన్స్‌క్లబ్ బాధ్యులు బుధవారం రూ.10 వేల విలువైన నాలుగు చక్రాల తోపుడు బండి అందజేశారు. లయన్ చిత్తలూరు శ్రీనివాసరావు ఈ బండిని సమకూర్చారు. ఈకార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పెనుగొండ ఉపేందర్‌రావుతో పాటు డాక్టర్ కాపా మురళీకృష్ణ, చౌడవరపు బద్రీనారాయణ, మిట్టపల్లి భాస్కర్, చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతోజు నాగేశ్వరరావు, గజ్జల కృష్ణమూర్తి, సురేష్, శ్రీధర్, రామారావు, లక్ష్మి, శ్రీను పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి లేకుండా..



తనికెళ్లలో చేతి పంపు మరమ్మతు చేయిస్తున్న అధికారులు

గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు

- నిత్యం పర్యవేక్షిస్తున్న అధికారులు
- సరఫరాలో ఇక్కట్లు లేకుండా చర్యలు

కొణిజర్ల: కొన్నేళ్లుగా తాగునీటి సమస్య లేకపోవడంతో చేతి పంపుల వైపు చూడని అధికారులు ఈ ఏడాది మళ్లీ చేతి పంపుల మరమ్మతులు చేయిస్తున్నారు. ఏళ్ల కిందట తాగునీటి అవసరాలు తీర్చిన చేతి పంపులు నాలుగేళ్లుగా మూలనపడ్డాయి. మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ తాగునీరు సరఫరా అవుతుండటంతో వీధుల్లోని చేతిపంపులను ఎవరూ పట్టించుకోక శిథిలావస్థకు చేరుకున్నాయి. కానీ, ఈ ఏడాది పరిస్థితి మారిపోవడంతో అధికారులు తిరిగి వాటి వైపు చూస్తున్నారు. ఏడాది అంతా వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలాలు ఇంకిపోయి వైరా రిజర్వాయర్‌లోకి నీరు చేరలేదు. దీంతో పలు గ్రామాల్లో తాగునీటి సమస్య మొదలైంది. ఈ నేపథ్యాన అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి సారించగా.. గతంలో నీటి సరఫరాకు వినియోగించిన బావులు, చేతి పంపులను గుర్తించి మరమ్మతు చేయించడంలో నిమగ్నమయ్యారు. ఇదే సమయాన తాగునీటి క్లోరినేషన్‌పైనా దృష్టి సారించి ఎక్కడా కలుషితం కాకుండా నిత్యం పర్యవేక్షిస్తున్నారు.

చకచకా మరమ్మతులు..

కొణిజర్ల మండలంలో 27 గ్రామపంచాయతీలు ఉండగా.. ఆయా గ్రామాల్లో 580కి పైగా చేతి పంపులు ఉన్నాయి. కొణిజర్ల, తనికెళ్ల, చిన్నగోపతి, పెద్ద గోపతి, తదితర గ్రామాల్లో బావులు తీసి నీటిని సరఫరా చేశారు. అయితే, మిషన్ భగీరథ పథకం మొదలయ్యాక అవన్నీ మూతపడ్డాయి. ప్రస్తుతం నీటి కొరత కారణంగా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీశ్ నేతృత్వంలో సిబ్బంది బావులకు మోటార్లు ఏర్పాటు చేయించడంతో పాటు చేతి పంపుల మరమ్మతులపై దృష్టి సారించారు. ఉన్నతాధికారులు సైతం గ్రామాల్లో పర్యటించి తాగునీటి వసతులను పరిశీలించారు. కొన్ని గ్రామాల్లో రైతుల నుంచి బోర్లు అద్దెకు తీసుకుని నీటి సరఫరాకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండలు మరింత పెరిగి మిషన్ భగీరథ నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోతే ప్రత్యామ్నాయ మార్గాల్లో నీటి సరఫరా చేయాలని అధికారులు భావిస్తున్నారు.

ఎక్కడా ఇబ్బంది లేకుండా చర్యలు

మండలంలో తాగునీటి కొరత రాకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. చేతి పంపులకు మరమ్మతులు చేయించాం. బావులు అందుబాటులో ఉన్న గ్రామాల్లో వాటి నుంచి కూడా నీటి సరఫరాకు ప్రణాళిక రూపొందించాం. మెకాలకుంట, ఉప్పలచలక, అమ్మపాలెం, అంజనాపురం, చిన్నమునగాల తదితర గ్రామాల్లో తాగునీటికి సమస్య రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నాం. అవసరమైతే రైతుల వద్ద నుంచి కూడా బోర్లు అద్దెకు తీసుకుంటాం.

–సతీశ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

రఘురాంరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

సత్తుపల్లి ప్రచారంలో ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాఘమయి, పొంగులేటి శ్రీలక్ష్మి పిలుపునిచ్చారు. సత్తుపల్లిలోని హనుమాన్ నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించాక వ్యాపారి వందనపు సత్యనారాయణ ఇంటి నుంచి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వందనపు సత్యనారాయణ, మంజుల దంపతులు ఎమ్మెల్యే రాగమయి, శ్రీలక్ష్మిని సన్మానించారు. అనంతరం వారు ఇంటింట ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, ఉడతనేని అప్పారావు, చల్లగుల్ల నరసింహారావు, ఎం.డీ.కమల్‌పాషా, నారాయణవరపు శ్రీనివాస్, మౌలాలి, కృష్ణారెడ్డి, మందపాటి ముత్తారెడ్డి, చల్లారి వెంకటేశ్వరరావు, గారె చెన్నారావు, నరుకుల్ల సత్యం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారం చేస్తున్న రాగమయి, శ్రీలక్ష్మి

'జేవీఆర్' విద్యార్థులకు రాష్ట్ర స్థాయి బహుమతి



కమిషనర్ చేతుల మీదుగా బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్ట్‌లో భాగంగా రాష్ట్ర స్థాయి ద్వితీయ బహమతి గెలుచుకున్నారు. ప్రభుత్వ పాలనాశాస్త్రం విభాగంలో ఈ బహుమతి గెలుచుకోగా, విద్యార్థులకు బుధవారం హైదరాబాద్‌లో కళాశాల విద్యాశాఖ కమిషనర్ బుర్ర వెంకటేశం రూ.21 వేల నగదు బహుమతి, ప్రశంసాపత్రాలు అందజేశారు. జాయింట్ డైరెక్టర్ రాజేంద్రసింగ్, ఏజీఓ బాలభాస్కర్, రూసా ప్రాజెక్ట్ ఆఫీసర్ సౌందర్య జోసెఫ్ వీరిని అభినందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయకుమార్, అధ్యాపకుడు షేక్ ఫీర్‌సాహెబ్, విద్యార్థులు ఎం.ఆదర్శ్, పి.వెంకటేష్, ఎస్.అనిల్‌కుమార్, పి.గోపీచంద్, పి.ఆదిత్య పాల్గొన్నారు.

సైబర్ నేరస్తుల బారిన పడొద్దు..

కొణిజర్ల: ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు వైరల్ మాదిరి వ్యాపిస్తున్నాయని సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎం.విజయ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు విద్యార్థులు అవగాహన పెంచుకుని వీటి బారిన పడొద్దని సూచించారు. మండలంలోని తనికెళ్లలోని విజయ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. తక్కువ పెట్టుబడి, తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు గడించాలనే ఆశతో పలువురు జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. కష్టపడితే తప్ప ఏదీ దరచేరదని గుర్తించాలని తెలిపారు. అంతేకాక సోషల్ మీడియా అకౌంట్‌లతో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాల బారిన పడితే టోల్‌ఫ్రీ నంబర్ 1930కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జాన్‌బాబు, హెడ్ కానిస్టేబుల్ ఎం.సాద్ తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్

జాతీయ స్థాయి నెట్‌బాల్ జట్టుకు 'విజయ' విద్యార్థిని



కార్తీకను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, తదితరులు

కొణిజర్ల: కొణిజర్ల మండలం తనికెళ్లలోని విజయ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థిని ఏ.కార్తీక జాతీయ స్థాయి నెట్‌బాల్ జట్టుకు ఎంపికైంది. జేఎన్‌టీయూ హైదరాబాద్ తరఫున ఆమె తెలంగాణ నుంచి జాతీయ జట్టుకు ఎంపికై ందని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జాన్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న కార్తీకను ప్రిన్సిపాల్ బుధవారం అభినందించారు. ఈనెల 3నుంచి 7వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో కార్తీక పాల్గొననుందని తెలిపారు. ఆమెను ప్రిన్సిపాల్‌తో పాటు వైస్ చైర్మన్ పారుపల్లి విజయలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.చిన్నయ్య, డీన్ డాక్టర్ శ్రీనివాసరావు, పీడీలు వెంకటస్వామి, కరుణాకర్ అభినందించారు.

అన్నదానం..



భోజనం వడ్డిస్తున్న దాతలు

మధిర: మధిరలోని మదర్ థెరిస్సా సేవాసదనం, మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో బుధవారం అన్న వితరణ ఏర్పాటుచేశారు. మండలంలోని దెందుకూరుకు చెందిన వంకాయలపాటి వెంకటేశ్వరరావు సతీమణి రమాదేవి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో వేమూరి సునీల్, లహరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

వైరారూరల్: మండలంలోని నారపునేనిపల్లిలో బుధవారం ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యాన పలువురు కాంగ్రెస్‌లో చేరారు. నారపునేనిపల్లి మాజీ సర్పంచ్, ఎంపీటీసీ శీలం సుజాత – వెంకటరామిరెడ్డి, గొల్లపూడి మాజీ సర్పంచ్ పసుపులేటి వినోద, వైరా మార్కెట్ చైర్మన్ పసుపులేటి మోహన్‌రావు దంపతులతో పాటు సాదం రామారావు, మట్టూరి కృష్ణారావు, గాలి శ్రీనివాసరావు, వేల్పుల మురళి, మెరుగు రత్నరాజు, తడికమళ్ల నాగేశ్వరరావు, షేక్ బీబా, మణిదీప్, మూల దుర్గ తదితరులు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరగా.. వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం వెంకటనర్సిరెడ్డి, దాసరి దానియేలు, పమ్మి అకోక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బుధవారం వివిధ పార్టీల నాయకులు సన్మానించారు. నారపునేనిపల్లికి చెందిన శీలం కృష్ణారెడ్డి కుమార్తె నందిత ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 993 మార్కులతో రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించింది. ఆమెను ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తస్కరించారు. అలాగే, లక్ష్మీపురానికి చెందిన ధరవల్లి మనోజ్ ఇంటర్ ఫస్టియర్‌లో 467 మార్కులు సాధించగా మాజీ సర్పంచ్ అమ్మిక రామారావు తదితరులు అభినందించారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్



నందితను సత్కరిస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

జడ్జి సేవలు అభినందనీయం



అరుణకుమారిని సన్మానిస్తున్న జడ్జిలు, న్యాయవాదులు

సత్తుపల్లి టౌన్: సత్వర న్యాయ సేవలు అందించడమే కాక న్యాయ విజ్ఞాన సదస్సుల నిర్వహణలో సీనియర్ సివిల్ జడ్జి పి అరుణకుమారి అందించిన సేవలు అభినందనీయమని సత్తుపల్లి ఆరో అదనపు జిల్లా జడ్జి ఎం.శ్రీనివాస్ కొనియాడారు. బదిలీపై వెళ్తున్న అరుణకుమారి సన్మాన సభ సత్తుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తేళ్లూరి ఆదియా అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. అలాగే, ఆరో అదనపు జిల్లా జడ్జిగా ఎం.శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జిగా ఎస్‌కే.మీరాఖాసీమ్ సాహెబ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.లావణ్యకు స్వాగత సత్కారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పిన్నం జానకీ రామారావు, సుంకర లక్ష్మణరావు, సీహెచ్.కృష్ణప్రసాద్, ఎస్‌కే బుజ్జి సాహెబ్, కొండపల్లి విజయ్‌కుమార్, మందడపు రాజేంద్రప్రసాద్, పి.శ్రీనివాస్, ప్రసాదరెడ్డి, రామచంద్రారెడ్డి, కేశవరెడ్డి, పుల్లారెడ్డి, మురళీధరరెడ్డి, కృష్ణ, మృణాళిని, రాజ్యలక్ష్మి, శిరీష, కిరణ్, రంజని, రామన్ చౌదరి, కోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలి

కారేపల్లి: రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమని గుర్తించి ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డికి యాదవులు మద్దతు పలకాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మల్లిబాబుయాదవ్ కోరారు. కారేపల్లిలో యాదవ సంఘం నాయకులతో బుధవారం సమావేశమైన ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే కాంగ్రెస్ ఆరింట ఐదు గ్యారంటీలను అమలుచేసిందని తెలిపారు. ఈ మేరకు లోక్‌సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్ యాదవ్, సంతగుడి చైర్మన్ అడ్డగోడ ఐలయ్యయాదవ్‌తో పాటు గడ్డం వెంకటేశ్వర్లు, ఆవుల వెంకటేశ్వర్లుయాదవ్, బండారి మోహన్‌రావు, పచ్చిపాల వెంకట్‌యాదవ్, మద్దెబోయిన మల్లేష్‌యాదవ్, దాసరి నరేష్, పచ్చిపాల యుగేందర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మల్లిబాబు

రఘురాంరెడ్డి గెలుపునకు ప్రచారం

ఎర్రుపాలెం: ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి కోరారు. మండలంలోని బనిగండ్లపాడులో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను అమలు చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని తెలిపారు. అలాగే, ఆగస్టులో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ అవుతుందనే అంశాన్ని తెలపాలని సూచించారు. ఈసమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీపీ దేవరకొండ శిరీష, నాయకులు శీలం ప్రతాపరెడ్డి, అనుమోలు కృష్ణారావు, బండారు నర్సింహారావు, తల్లపురెడ్డి నాగిరెడ్డి, కడియం శ్రీనివాసరావు, శీలం అక్కిరెడ్డి, మల్లెల లక్ష్మణరావు, శీలం ఉమామహేశ్వరి, కంచర్ల వెంకటనర్సయ్య, దేవరకొండ రాజీవ్‌గాంధీ, బుర్రా నారాయణ, కోటపాటి రంగారావు, దేవరొండ శ్రీను, జంగా పుల్లారెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి

వాడవాడలా మే డే..

రెపరెపలాడిన ఎర్రజెండా

కార్మికుల హక్కుల సాధన కోసం జరిగిన పోరాటాల్లో అమరులైన వారిని స్మరించుకుంటూ కార్మిక లోకం బుధవారం మే డేను జరుపుకుంది. ఈ సందర్భంగా వాడవాడలా ఎర్రజెండాలను ఎగురవేశారు. వామపక్ష పార్టీలు, ఇతర పార్టీల అనుబంధ కార్మిక సంఘాల నాయకుల ఆధ్వర్యాన ర్యాలీలు నిర్వహించడంతో పాటు కూడళ్లలో ఎర్రజెండాలు ఎగురవేసి అమరులను స్మరించుకున్నారు. హక్కుల పరిరక్షణకు పోరాటాలు కొనసాగించాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

– సాక్షి నెట్‌వర్క్



మధిర : జెండా ఎగురవేసిన ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు



మధిర : టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యాన మే డే వేడుకలు



సత్తుపల్లి టౌన్ : జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు



చింతకాని : నాగిలిగొండలో జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు



బోనకల్ : జెండా ఎగురవేస్తున్న సీఐటీయూ నాయకులు



పెనుబల్లి : మే డే వేడుకల్లో నాయకులు



ఎర్రుపాలెం : జెండా ఆవిష్కరిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు



ముదిగొండ : అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



వైరా : కాంగ్రెస్ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్



కొణిజర్ల : గుబ్బగుర్తిలో జెండా ఎగురవేసి మాట్లాడుతున్న ఎన్‌డీ నాయకులు



ఏన్కూరు : మే డే వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



కారేపల్లి : జెండా ఎగురవేస్తున్న సీఐటీయూ నాయకులు



వైరా రూరల్ : రెబ్బవరంలో జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



తల్లాడ : మేడే వేడుకలను జరుపుకుంటున్న కార్మికులు